గోలకొండ పత్రిక

103573

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No. N. 45 — హైదరాబాదు—దక్కన్. — REGISTERED No M. 218

సంపుటము ౨ { విభవ సంవత్సర వైశాఖ శు॥ ౬ బుధవారము (౨౫ ఏప్రిల్ ౧౯౨౮) { సంచిక ౯౪

నిలువ నీడలేని మహారాణులు

(దిక్కుమాలిపోయిన శ్రీమంతులు)

యూరపు ఖండమున అఫ్ఘను మహారాణియగు సౌరియా మహారాణీ వారికొసంగబడుచున్న యాతిథ్య సత్కారము లత్యుత్కృష్టములు కాని, పూర్వము యూరపులోనే యత్యున్నత గౌరవమును పొందుచుండి యిప్పుడు దిక్కు మొక్కు లేక పడియున్న శ్రీమంతుల విషయము నీ సందర్భమున తలంచిన యెడల సంతతి శల్యప్రాయమైనను నిజ కాక మానదు.

వారిలోనందరు కూడ రష్యా మహాచక్రవర్తి యగు సేంటీరాణి మరియద్ర్వుపు కొప్పెనహోగన్ నగరమునందొక చిన్న యింటిలో నామె తన బీద జీవితమును గడుపుచున్నది. ఆమె కుమారుడగు (నికోలాస్) రష్యా చక్రవర్తిని ప్రజలు విప్లవసమయమున కాల్చి చంపి తరిమిరి గాని పాపమామె కింకను తెలియదు. అతడింకను బ్రదికే యున్నాడనియు, ఎప్పుడో తన యొద్దకు తప్పక వచ్చుననియు, ద్వారమునందు ప్రతిదినము కిటికీలో దీపమును వెలిగించుకొని నిరీక్షించుచుండును. ఆమె రష్యా చక్రవర్తినిగ నుండినప్పుడు ఆమె పై నుండిన యాభరణములు యూరపు ఖండమునందు మరే మహారాణికి నుండియుండ లేదని చెప్పవచ్చును. భర్త మరణానంతరము చక్రవర్తి తల్లియగు గౌరవము వహించుచుండెను. కాని, తుదకు ప్రజావిప్లవమునకు లోబడి మహారాజ్యత్యాగమున పాపమామె దిక్కు సహాయము లేని దిక్కులేనిదయ్యెను.

ఆస్ట్రియా చక్రవర్తియగు కారల్ చక్రవర్తి భార్యయగు జీటా మహారాణి యిట్టి మహద్భాగ్యముల ననుభవించి మరియొకప్పుడు ఆస్ట్రియా దేశమునందు అపరదైవతముగ స్తుతింపబడుచుండిన యీ యువతి యిప్పుడు స్పెయిను దేశపు గ్రామమున యుదారపురుషుల దానమువలన పరితాపకరముగ జీవయాత్రను గడుపుచున్నది. తన యెనమండుగురు బిడ్డలతోడ పాపమామె యీ కరువు రోజులలో పడిన పాట్లు ఇంకను పడుచున్న పాట్లు నోరార చెప్పవలని కాదు. ఆమె యొద్ద నుండిన నగలు నొక్కటి తరువాత నొక్కటిగ జీవయాత్రకొరకు విక్రయించి వేయబడెను. చక్రవర్తి యొకగ్రామమున జీవించియుండినప్పుడు తాము కొంతగ సుఖమున్న యింటియందే నిమ్మళముగా నకలుడై క్రమముగ నుండెను. పురుషుని మరణానంతర మామె పాపమా బిడ్డలతో నానా చెరగి పడరాని పాట్లు పడెను. ప్రస్తుత మామె కొందరు స్పెయిను దేశీయుల యుదారత వలన నొక చిన్న యింటిని కొని, అందు బిడ్డలకు విద్య కొఱవడ, బిడ్డల ముఖము చూచి ప్రాణములను బిగపట్టుకొని జీవయాత్ర గడుపుచున్నది.

ఇంక పోర్చుగల్ రాణి దుర్గతిని దలంచిన మరింత సంతాపకరము. ఇప్పుడామె దిక్కుమాలిన పక్షివలె ఇంగ్లండు ఫ్రాన్సు దేశములకొరకు తిరిగి తిరిగి దిమ్మతిరిగి పోవుచున్నది. ఇటీవల జరిగిన పోర్చుగల్ ప్రజావిప్లవమునందు పాపమామె పురుషుడగు మహారాజు గారిని, పెద్దకుమారుని యామె కన్నుల ముందే హత్యచేసిరి. అటుపిమ్మట రెండవకుమారుని కా రాజ్యమును దక్కించవలయునని యామె బహు ప్రయత్న మొనరించెను. కాని, రెండవవాడు చెలరేగిన విప్లవమునకు తల్లి సమేతముగ తిరుగుబాటుదారులచే వెడల గొట్టబడిరి.

కైజరుగారి సోదరియగు సోఫీరాణియు, నామె కోడలగు గ్రీసు మహారాణి ఎలిజబెతు అను నామెయు యిటువలెనే దురవస్థల పాలైయున్నారు.

ఇక చీనా చక్రవర్తిని గతి యేమని చెప్పవచ్చును. ఒక మామూలు గుమాస్తా జీతమంతటి భృతితోడ పాపమామె దేహయాత్ర గడుపుచున్నది.

(సమదర్శిని)

హిందూ వివాహములను రద్దు చేయుటకు అనుమతి చట్టము

ఉద్దేశములు, కారణములు

హిందూ న్యాయశాస్త్రప్రకారము వివాహముయొక్క ముఖ్యోద్దేశము పుత్రసంతానము గల్గింప జేయుటయే. ఈ యుద్దేశము తప్పక నెరవేరుటకుగాను "నియోగ" విధాన మేర్పడియుండెను. "నియోగ" ఆచారము ప్రకారము, భర్త నపుంసకుడగునేని భార్య మరియొకని భర్తగా నెంచుకొనవచ్చును. ఈ యాచార మిప్పుడు లేదుగనుక, అట్టి నపుంసకులతో వివాహము చేయబడిన భార్యలు తమ కష్టము నుండి విమోచింపబడవలసిన యావశ్యకమున్నది. వారు "నియోగ" పద్ధతి నవలంబించుటకు ఇప్పుడు వీలు లేదు గనుక అట్టి వివాహబంధము నుండి వారిని విముక్తి చేయుటయే యిప్పటికి గోచరించు న్యాయమగు మార్గమని తోచుచున్నది. ఇంతేగాక హిందూ న్యాయశాస్త్రము ప్రకారము యీ విధముగ దౌర్బల్యము చే బాధనొందు భర్తతో పాటు భార్యకు కూడ దారసహోపభోగ్యము తొలగింపబడుటచే యిట్టి కష్టము నుండి భార్యను విడిపింపవలసిన యావశ్యకము మరింత యెక్కువగా యున్నది. కాబట్టి యీ చట్టము హిందూ వివాహముల న్యాయశాస్త్రమునకు విరుద్ధ ప్రత్యేకల్పనము చేయ నుద్దేశింపబడలేదు

ఇది యామోదింపబడుగో, హిందూ న్యాయశాస్త్రమునకు ముఖ్యాధారములగు నారద వసిష్ఠస్మృతులు నిర్ణయించి యుండిన పురాతన ధర్మముయొక్క పునఃస్థాపన మాత్రమే, దీని ఫలితములు:

1. ఈ చట్టము "హిందూ వివాహములను రద్దుచేయుటకు అనుమతి చట్టము" అని పిలువబడ వచ్చును.

ఇది హిందువు లందరికిని వర్తించును. ప్రత్యేకముగా స్త్రీలోకమునకు వర్తించును.

2. ఈ క్రింది కారణములలో నేదియొక్క కారణమునకైనను హిందూ భార్య తన వివాహమును రద్దుచేయించుకొనుటకు అధికారము కలిగియుండవలెను.

ఎ. భర్తయొక్క నపుంసకత్వము

బి. వాని దేహమునకు దౌర్బల్యము

సి. అతడు సన్యాసిగా వీడిపోయి యుండుట.

ఇవి పాత స్వతంత్రములగు స్త్రీ ధనాధికార చట్టము లున్నను, అవి యిప్పుడు వర్తించవు.

3 వివాహములను రద్దు చేయుటకు గల హేతువుల సాక్ష్యములను యీ చట్టమునందు చేర్చవలెను.

(అంగ్ర)

స్వదేశ సంస్థానాధీశుల సంప్రతింపు

స్వదేశ సంస్థానాధీశులు హిందూ దేశములోని వివిధ ప్రాంతములనుండి సుమారు 30 మంది బొంబాయిలో సమావేశమై, పీఠంద యను వారి యొక్క సభ చేసి అన్యోన్యముగా తమ కష్టనిష్ఠురములను కూడ బలుకు కొనిరి.

పాటియాలా మహారాజా గారు సభకు అధ్యక్షత వహించి యిట్లుపన్యసించిరి:—చిన్న చిన్న స్వదేశ సంస్థానముల వారు పెద్ద సంస్థానముల వారితో కలియుటవల్ల తమకు నష్టమే గాని లాభము కలుగ జాలదని యనుకొనుచున్నారు. కాని పెద్ద సంస్థానముల వారితో కలియుటవలన పెద్ద సంస్థానముల వారి కెట్టి లాభము కలుగునని తలంచుచున్నారు.

మన మందరము చేతులు కలిపి పనిచేయుటలో ముఖ్యోద్దేశము మనలో మనము పోట్లాడుకొనుటకు కాదు. మనకు న్యాయము సమ్మతము గా ఉండవలసిన సామ్యములను మనము సంపాదించుటకే మనము సహకార బుద్ధితో పనిచేయ దలంచినాము. ఈ విషయములో పెద్ద చిన్న యను తారతమ్యము లేదు. ప్రతి సంస్థానమునకును కేంద్ర ప్రభుత్వముతో నుండు కనుండిన వ్యవహార సంబంధ మేర్పరుప బడును.

ప్రస్తుత పరిస్థితులలో మీ రవ్వరును తృప్తి పడి యున్నారని నేను తలంచను. మొత్తముమీద దేశమంతటికిని మార్పొకటి రావలసి యున్నది. ఈ మార్పు కలుగుటకు మన మందరమును కలసి కృషి చేయ వలసి యున్నది. చిన్న చిన్న సంస్థానముల వారిని కూడ కోరెడి వివిధములగు సామ్య భుక్తముల విషయము కూడ సాకల్యముగా విచారింప బడును.

పాటియాలా మహారాజా గారి యనంతరము సభలో సర్ లెస్లీ స్కాటు గారును, బికనేరు మహారాజా గారును ఉపన్యసించిరి.

స్వదేశ సంస్థాన పరిపాలనా విచారణ సంఘము నొకటి నియమించి నందులకు బ్రిటిషువారికి కృతజ్ఞత తెలుపుచు, స్వదేశ ప్రభువులయొక్క అధికార మానములతో బ్రిటిషువారి ప్రకర్ణము యుండవలె నని యీ సంస్థానాధీశులు బ్రిటిషు రాజభక్తి ప్రకటనముతో కొలందిదరయు నొక తీర్మానము చేసిరి.

సర్ లెస్లీ స్కాటుగారికి కృతజ్ఞతా పూర్వక వందనము లర్పింపబడెను.

ఆర్యసమాజ మనగానేమి?

(సంచారి)

ఆర్యులనగా శ్రేష్ఠులు. శ్రేష్ఠులయొక్క సంఘమునకు ఆర్యసమాజమని పేరు. వారు నివసించుదేశము ఆర్యావర్తము.

ప్రాచీన కాలమునుండి ఆర్యులు, విద్యాధర్మయుక్తములై యీశ్వర ప్రణీతములైన నాలుగు వేదములను నిర్భ్రాంతముగ స్వతః ప్రమాణములుగ నమ్ముచుండిరి. వేదానుకూలములగు స్మృతులను గూడ ననుసరించుచుండిరి. ఐతరేయము, శతపథము, సామము, గోపథము అను ౪ బ్రాహ్మణములును, శిక్ష, వ్యాకరణము, ఛందస్సు, నిరుక్తము, జ్యోతిషము కల్పము అను ౬ అంగములును, వైశేషిక, న్యాయ, సాంఖ్య, యోగ, పూర్వోత్తర మీమాంసలను ౬ ఉపాంగములును, ఆయుర్వేదము, అర్థవేదము, గాంధర్వవేదము, ధనుర్వేదము అను ౪ ఉపవేదములును, వేదములయొక్క ౧౧౨౭ శాఖలును, బ్రహ్మాది ఋషులచే వేదములకు వ్యాఖ్యాన రూపములుగ రచింపబడినవి. ఇవి పరతః ప్రమాణములు. అనగా వేదములకనుకూలమయినవి ప్రమాణములుగను, విరుద్ధమయినవి అప్రమాణములుగను విశ్వసింప బడుచుండెను. వేదోక్త కర్మలను భక్తిశ్రద్ధలచేతనాచరించుచు సుఖించుచుండిరి.

ఆర్యావర్తమునందు వైదికధర్మ ప్రచారము నిర్విఘ్నముగా జరిగినంత కాలము ప్రజలందరును ఐకమత్యభావము కలిగియుండి అఖండిత విజ్ఞానసంపదచేతను, నిరుపమ బాహుబల పరాక్రమముచేతను, అద్భుతైశ్వర్యానుభవముచేతను మహోన్నతపద మనుభవించుచు లోకమునకంతటికిని ఆదర్శప్రాయులుగ నుండిరి. ప్రాచీన కాలమున ప్రపంచమంతట వైదికధర్మము వ్యాపించియున్నట్లును, ఆర్యులు ఏకఛత్రాధిపత్యమేలినట్లును ఐతిహాసిక ప్రమాణము లనేకము గలవు. ఔన్నత్య శిఖరమున నలంకరించిన భారతదేశమునందు, "వినాశకాలే విపరీతబుద్ధిః" యన్నట్లు స్వార్థపరులైన బ్రాహ్మణులు క్రమముగ అజ్ఞానాంధకారము వ్యాపింపజేసిరి. [illegible] యథేచ్ఛగ నాడించిరి. ఎవరికితోచిన మతములను వారు వేదవిరుద్ధములైన వాటికి ప్రవేశపెట్టిరి. [illegible] ప్రపంచమంతటికిని నొక్కటిగనున్న వైదికధర్మము నశించి అనేకులకొలది శాఖలనుత్పత్తి చేసెను. దానివలన పరస్పర వైషమ్యము ఉత్పన్నమయి దేశము ఛిన్నభిన్నము చేయబడెను. బ్రాహ్మణులు వేదాధ్యయనము మానిరి. రాజులు అన్యాయముగ సుఖములకొరకు [illegible] క్షత్రియధర్మమునకు ప్రతికూలముగ వర్తించిరి. వారు పరస్పరము కలహించుకొనుచు [illegible] యుద్ధమే యొనర్చుచు ప్రబల నిర్వీర్యులైరి. ప్రభువులే యిట్లుండగా ప్రజలెట్లుండురు? వారును నిరుత్సాహులై [illegible] నిరంచిరి. వైశ్యులు గూడ పరదేశ ప్రయాణనిషిద్ధముచే లోకోపయోగకరమగు వాణిజ్యమును [illegible]. మహోత్కృష్టమగు వర్ణాశ్రమ ధర్మ నియమములున్న గిల్లి మిథ్యాజాత్యభిమానములు వృద్ధిపొందెను. ప్రేమరాహిత్యము అయిన విచ్ఛిన్నసంఘభేదము నెలకొల్పబడెను. జాతియంతయు సంపూర్ణముగ అవిద్యాంధకారమున మునిగిపోవుట వలన స్వాతంత్ర్యశూన్యమై కళావిహీనమై అనాచార పిశాచము విలసిల్లుచుండెను.

అయినను కాలమెక్కుడుగ నుండదు. మరల లోకము తన పూర్వౌన్నత్యము నభివృద్ధిపొందు కాలము వచ్చినది. ఈ భారత దేశమునందు కొందరు మహాపురుషులు అవతరించి యార్యావర్తమును, తన్మూలమున లోకమును ఉద్ధరించుటకై పాటుబడియున్నారు. ప్రాచీనమునుండి యొక సారవంతమగు పదార్థమును గ్రహించి వనజీవన ప్రవాహమున చొప్పించుటయే పునర్వర్జనమునకును, పునర్నిర్మాణమునకును పటుతర సాధనము. సత్యమునెఱింగి రామమోహనరాయ తన జాతీయోద్యమమును ఉపనిషత్తులపై ప్రతిష్ఠాపించియున్నాడు. ఈ మర్మమును గుర్తించియే వివేకానందుడు గూడ బోధనలకు వేదాంత సంబంధిని ప్రయోగించెను. [illegible] యుపనిషత్తులును వేదాంత శాస్త్రమును ఆర్యుల జాతీయ ధనములగును గాని వ్యాకరణములు గాలేరవు. ఉపనిషత్తులు గాక, షడ్దర్శనములు గాక, సమగ్ర వేదాంత శాస్త్రము గాక యన్నింటికి మూలకంధమగు శ్రుతుల సన్నిధికి మూలరగా చేసి వానిద్వారమున మరలనొక మారు శక్తి నిక్షేపముగా సర్వజనులను తెలిచి, వానిని సంస్కరించు యుద్యమమును ప్రసాదించనెంచి, అద్వితీయ జగద్గురువగు వేదవ్యాసాయనగు మహర్షి దయానంద సరస్వతి. తన పవిత్ర చారిత్రము చేతను, విశాలహృదయము చేతను, యుక్తవిలోచనము చేతను, నిరుపమ కార్యశక్తుల చేతను ప్రత్యేక స్థానము వహించియున్నాడు. ఈ మహాపురుషుని ప్రయత్నఫలితమే ఆర్యసమాజోద్యమము.

వేదములు పూర్వ వ్యాఖ్యానముల వెలుగులేక కప్పబడి అర్థశూన్యములచే పుక్కిటి పురాణములును, పిట్టకథలును అసభ్యాంశములను నియమములు [illegible] నిండబడియున్నట్లు దయానందునకు తోచినది. యీ దేశ ప్రకారమే కానిందు వేదవిదను యాస్కాదు[illegible] మునులైన శాబ్దికులను స్వరతంత్రములతో సూచించి వేదము ఈశ్వర ప్రణీతములగు శుద్ధవిజ్ఞాన గ్రంథములనియు, పుక్కిటి పురాణములును, పిట్టకథలును గావని చాటియుండుట విశేషమైనది. [illegible] వేదము ఈశ్వరీయ జ్ఞానమని దృఢనమ్మకము కలిగెను. శ్రుతులు సృష్ట్యారంభమున ఋషుల యంతరాత్మలకు పరమాత్మచే బోధింపబడి మానవజాతికి ప్రసాదింపబడెను. ఈశ్వరుడు జ్ఞానము ప్రసాదింపనిచో మానవజాతి కన్యథా వృద్ధి యుండ నేరదు. కావున నాతడ

ట్లొనర్చుట యగత్య మయ్యెను. ఈ జ్ఞానాభ్యుదయ కాలమునకూడ ఆచార్యునిచే శిక్షితుడుగాని శిశువు జ్ఞానాభివృద్ధిని గాంచుటలేను. కావున జ్ఞానము ప్రథమమున యీశ్వరునిచే ననుగ్రహింప బడినట్లు సిద్ధమగుచున్నదని యనేకయుక్తి ప్రమాణములచే నిర్ధారణచేసెను.

ఆ పార్థములను విష వాయువులచే ఆరిపోవుచున్న వైదిక ధర్మజ్యోతిని మఱల సంపూర్ణ కాంతివంతముగ జేసి లోకమునకు మఱచిపోయిన మోక్షమార్గమును జూపుట ఆర్య సమాజ ధర్మము. అది బాల్యవివాహమును, ప్రతిమారాధనమును, మృత శ్రాద్ధములను, జన్మకారణ వర్ణ నిర్ణయమును, నిఖిలమూఢ విశ్వాసములను ఖండించుచు భారతావర్తమునందే గాక ప్రపంచ మెల్లెడలను వేదిక ధర్మ పతాకమును గొనిపోయెను. ఎన్నియో పాఠశాలలను, కళా శాలలను, స్వతంత్ర విద్యాలయములను గురుకులములను, బాలికా పాఠశాలలను, మహిళా కళాశాలలను ప్రతిష్ఠాపించెను. కోటి పీడితులకు శరణ మొసగెను. రోగులకు తృప్తికరముగ నుపచారము చేసెను. దిక్కులేని యనాథలకు రక్షణాలయముల నిర్మించెను. అజ్ఞానము పారద్రోలుటకును విజ్ఞానమును వ్యాపింపజేయుటకును గ్రంథాలయములను వార్తా పత్రికలను నెలకొల్పెను. ఎందరో బాల వితంతువులకు పవిత్ర గృహారాధన జీవనమును గల్పించెను. ముట్టరాని జాతులకు రక్షణమై నిలబడెను. వారికి విద్యాప్రదాన మొనర్చుటయేగాక వారి కింతవరకు దూరము చేయబడిన మానవ హక్కులను మఱల ప్రసాదించెను. దాని తప్పును, బలాత్కారముగను విజాతీయ ధర్మమును స్వీకరించిన యనేక పతితాత్ములను గూడ పునః ఆర్యసంఘమున జేర్చెను. తన యనుచరులలో స్వదేశానురాగమును పూర్వ ఋష్యాదుల యందు భక్తిని వృద్ధిచేసెను. మఱియు సత్యమెందున్నను స్వీకరింపుడనియు, అసత్యమెందున్నను పరిత్యజింపుడనియు సర్వ జన శ్రేయమునందు స్వశ్రేయమును గాంచవలెననియు బోధించెను. భగవంతునకు భక్తిచేతను సర్వస్వము నర్పించి యతని యాజ్ఞను పరిపాలించుట యందే మానవ జీవితము గడుప వలయునని యుపదేశించెను. ద్విజులకు మాత్రమే వేదాధ్యయనాధికారము గలదని యింతవరకు వ్యాపించిన మూఢ విశ్వాసమును ఖండించి శాస్త్ర ప్రమాణముల చేత స్త్రీ శూద్రాదులకు గూడ వేదాధ్యయనాధికారము గలదని నిరూపించెను. వేదముల మానవ జాతియొక్క లౌకిక, మానసిక, ఆత్మిక, నైతిక, సాంఘిక స్థితులను చక్కజేయుచు ప్రపంచమునకు కళ్యాణకరమగు శాంతి స్థాపన మొనర్చుటయే ఆర్య సమాజము యొక్క ప్రధానోద్దేశము.

ప్రపంచములోని గొప్ప గ్రంథ భాండాగారములు

ప్యారిసులోని జాతీయ గ్రంథాలయము ప్రపంచమందలి స్టేటు గ్రంథాలయములన్నిటికెల్ల గొప్పది. దీనియందు ౩౮ లక్షల గ్రంథములున్నవి. దీని తరువాత స్థానమునకు వచ్చునది బ్రిటిషు మ్యూజియము. దీనిలో ౨౩ లక్షల పుస్తకము లున్నవి. వాషింగుటన్ లోని కాంగ్రెసు లైబ్రరిలోని గ్రంథముల సంఖ్యకూడ నింతియేయని తెలియుచున్నది.

లెనిన్ గ్రాడు నగరమునందున్న పబ్లికు పుస్తక భాండాగారములో ౨౦ లక్షల ౪౪ వేల గ్రంథములున్నవి. దీని తరువాత గణింపదగిన ప్రష్యన్ స్టేటు గ్రంథాలయమున ౧౮ లక్షల ౫౦ వేల గ్రంథములున్నవి. మ్యూనిచ్ గ్రంథ భాండాగారమున ౧౪ లక్షలు, స్ట్రాసు బర్గు విశ్వ విద్యాలయ గ్రంథములో ౧౨ లక్షలు, స్పెయిన్ రాజధానియగు మేడ్రిడులోని జాతీయ గ్రంథాలయమున ౧౧ లక్షల ౫౦ వేలు, ఆస్ట్రియా ముఖ్య పట్టణమగు వియన్నాలోని స్టేటు గ్రంథాలయమున ౧౦ లక్షలు పుస్తకములున్నవి.

గొప్పగొప్ప గ్రంథాలయము లన్నిటిని ఖండముల వారిగను దేశముల వారిగను ఈ క్రింద విధముగా నేర్పాటుగా చూపించ వచ్చును.

౧౧ కోట్ల ౯౦ లక్షల గ్రంథములతో ౭౭౯ గ్రంథ భాండాగారములు యూరపులో నున్నవి. ౫ కోట్ల ౪౦ లక్షల పుస్తకములతో ౩౧౪ అమెరికా సంయుక్త రాష్ట్రములలో నున్నవి. ౨౨ గ్రంథాలయములు మధ్య దక్షిణ అమెరికాలోను, ౨౩ ఆసియా ఖండములోను ౮ ఆస్ట్రేలియాలోను, ౩ ఆఫ్రికాలోను ఉన్నవి.

యూరపు ఖండమంతటిలో జర్మని దేశము ౩ కోట్ల పుస్తకములతో నిండిన ౧౬౦ గ్రంథాలయములను గలిగియుండి అగ్రస్థానము నాక్రమించు చున్నది. దాని తరువాత ౨ కోట్ల గ్రంథములుగల ౧౧౧ గ్రంథాలయములతో ఫ్రాన్సు దేశము రెండవస్థాన మాక్రమించు చున్నది. మూడవస్థానము ౧ కోటి ౩౦ లక్షల గ్రంథములతో ౧౦౧ గ్రంథాలయములను గలిగియున్న ఇంగ్లాండు ఆక్రమించు చున్నది. ౧ కోటి ౩౦ లక్షల పుస్తకములున్న ౫౫ గ్రంథాలయములతో ఇటలీ దేశము నాల్గవ స్థానమున నిలుచున్నది.

ప్యారిసు నగరమందలి జాతీయము చాల పురాతనమైనది. దీని స్థాపనము ౧౬౬౪ వ సం॥న జరిగినది. వియన్నా నగరమందలి గ్రంథాలయముకూడ ౧౪౪౦ సం॥న స్థాపింప బడినదియే. దీనికన్నను పూర్వము ప్రారంభింప బడినవి మత సంస్థల సంబంధమగు గ్రంథాలయము లనేకము కొన్నిగలవు. వీనిలో నన్నిటికన్నను పురాతనమైనది ఆరవ శతాబ్దములో నెలకొల్ప బడినట్టి మవుంటు కాసినోలోనిదని చెప్పుదురు.

విశ్వ విద్యాలయ గ్రంథాలయములలోనికెల్ల స్పెయిను దేశమందలి సలమాంకా గ్రంథాలయము చాల పురాతనమయినది. ఇయ్యది ౧౨౫౪ సం॥న నెలకొల్ప బడినట్టిది. విశ్వ విద్యాలయ గ్రంథాలయము లన్నింటిలోను గొప్పది స్ట్రాసుబర్గు గ్రంథాలయము.

ప్రపంచమందలి అన్ని గ్రంథాలయములలోని గ్రంథము లన్నియు గలపి ౧౭ కోట్ల ౧౦ లక్షలుండునని తెలుగు పత్రికలో ప్రకటింప బడినది.

(ఇంద్రావతి)

మా పల్లెటూరి చందాదారులకు సూచన

పల్లెలలో నుండు చందాదారులు తమకు పత్రికలు ర—గి ఒక్కొక్కతూరి ౧౫ దినములకొకొన్ని చొప్పున నెలకొక యొక్క తూరి చేరుచున్నవనియు, ఆ పొరపాటును మేము సవరించు వారము కామనియు తలంచుచున్నారు. ఆ విషయములో వారు తమ తమ టప్పా శాఖల మున్షీలకు టప్పా జవానులకు సక్రమముగా వారమునకొక తూరియైన పల్లెలకు పంపునట్లేర్పాట్లు చేయుటకు వ్రాసికొన వలయును. ఆ మున్షీలు అట్లు వ్రాసికొనినప్పటికిని సరియైన యేర్పాటులు చేయని యెడల మున్షీలపై షికాయతు హైదరాబాదు నందలి టప్పా ఖానాలో నాజము సాహేబుగారికి వ్రాసికొనవలెను. వెంటనే అన్నియు చక్కబెట్టబడును. ఈ మాత్రమోపికలేక మామైననే యన్ని దోషములను నారోపించుట సరిగాదు.

చందాదారులందరికీ సూచన

తామింతవరకు మమ్ము ప్రోత్సహించి చందాదారులై యున్నారు. మా పత్రిక మూడవ సంవత్సరము తీరు నెల ౧ తేది నుండి ప్రారంభమగును. చందాకాలము ముగిసిన వారికి వీ. పీ. లు వెంటనే పంపుచున్నాము. అనుగ్రహించి తీసికొని మాకు సాయపడుదురని ప్రార్థన. అట్లు మీకు పత్రిక యిష్టము లేని యెడల వీ. పి. త్రిప్పిగొట్టి మాకు నష్టము కలిగించుట మానుటకు యిప్పుడు శ్రమచేసి యొక కార్డు వ్రాసి పంపినదియే అనుగ్రహముగా భావించి కొందుము.

సంపాదకుడు
గోలకొండ పత్రిక.

వివిధ విషయములు

బట్లర్ కమిటీవారి రవానా

దేశీయ సంస్థానముల విచారణ సంఘము వారు గత శనివారము నాడు బొంబాయిలో ఓడ నెక్కి ఇంగ్లాండునకు పయనమైరి. కొందరు సంస్థానాధీశుల చే వీరికి గొప్ప వీడ్కోలు విందు లొసగబడెను.

కమిటీవారి విచారణ వ్యవహారములోని ప్రథమ భాగము పూర్తియైనది. వీరి సలహాలన్నియు సరాసరి ఇండియా ప్రభుత్వము వారికే తెలియజేయబడును

వర్ణాంతర వివాహములు

మైసూరులో ముఖ్యులగు యువపురుష మతాధిపతుల సమ్మేళనముల ఫలితముగ హిందూ సంఘమునకు జెందిన వివిధ శాఖలవారి మహా సభ శివసముద్రము నందు ఒక సెలవురోజులలో జరుగగలదని తెలియు చున్నది. వర్ణాంతర వివాహములను యితర మతముల నుండి హిందూ మతమునందు చేర్చుకొనుటను ఆ సభలో మతాధికారులు ఖాయపరచెదరు.

తాడిపత్రి రాఘవాచార్యులుగారు

వీరు మే ౨౫ వ తేదీని కొలంబోలో స్టీమరు నెక్కి యూరపు ఖండమునకు పోవుచున్నారు. నాట్యకళకు సంబంధించిన విశేషములను గ్రహించి తిరిగి అనుమానములలో హిందూ దేశమునకు వచ్చెదరు. ఆ పిమ్మట ఆంధ్ర దేశమున ఆధునిక పద్ధతుల ననుసరించి నాట్యరంగమును స్థాపింపదలంచిరి

సంస్థానముల భావివిధానము

మొదటి కేరళ సంస్థాన ప్రజల సభ నిన్న సాయంత్రము అర్. కె. షణ్ముఖం చెట్టి ఎం. ఎల్. ఏ గారి అధ్యక్షతను సమావేశమయ్యెను. చెట్టిగారు తమ యుపన్యాసమున సంస్థాన సమస్యలిటీవల ప్రాముఖ్యత వహించినవనియు వాటి భావియభివృద్ధి జాతీయ ప్రభుత్వముతో సంబంధములేక నాధారపడియుండ నని యను వుడివిరి.

సంస్థాన ప్రజలు తెలిసికోవలసిన విషయము లెందు కలవు. ౧ జాతీయ ప్రభుత్వమునకును తమ సంస్థానమునకును సంబంధము. ౨ తమ సంస్థానముల లో ప్రజల హక్కులు బాధ్యతలను నిరూపించుట న్యాయశాస్త్ర సమ్మతముగా రాజ్యాంగ బద్ధముగ నుండవల యు. సంస్థానములను పూర్తిగా ప్రజాప్రభుత్వము లగ యు దేశము సంస్థానాధిపతులు తమ హక్కులను చాలవరకు తగ్గించుకొనవలెను. సంస్థానములను వారు స్వంత ఆస్తిగా చూచుకొనరాదు. స్వతంత్ర రాష్ట్రముల తోం కూడను సంస్థానముల గూర్చి కూడను సమాజ మొకటి ఏర్పడవలెను. ఈ సమాజములో సభ్యులను ప్రభువు లందరు స్వతంత్ర భారత ప్రభుత్వములో సమానమైన ప్రతిపత్తిని వహించవలెను.

మైసూరు శాసన సభ

మైసూరు శాసనసభకు తెంగులూరు జిల్లా ప్రతినిధులు నిన్న సమావేశమయి జరుగుచున్న మైసూరు ఎసంబ్లీలో (జూను మాసములో) సంస్థానమునందు పూర్ణ బాధ్యతాయుత రాజ్యాంగ విధాన సంస్కారములను గోరుటకు ప్రభుత్వపరిపాలన శాఖ సాధకులకు సిద్ధముగ యుండని తీర్మానించిరి, వివాహాదులను సమ్మతింప వలెననియు, రూ. ౧౦౦ లకు మించిన ప్రభుత్వోద్యోగులు విద్యార్థులు చెల్లింపవలెననియు గోరుటకు తీర్మానించిరి. కాలేజీలు ఉన్నత విద్యాలయములందు ఉచిత శిక్షణము గరపుటగూర్చ కోరెదరు

జపానులో అగ్ని ప్రమాదము

ఏప్రిలు ౧౫ వ తేదీ జపానులోని జపాను అగ్ని ప్రమాదము కర్గెను. దాని వలన వేయికి పైగా ఇండ్లు నాశనమైనవి. నాలుగు పాఠశాలలు, రెండు బ్యాంకులు, ఆరు ఆస్పత్రులు, ఒక దేవళము నాశనమైనవి లక్షల ఎన్నుల నష్టము కలిగెనట

నాభా మహారాజు

ఏప్రిల్ ౧౫ వ తేదీన లాహోరు లోమున్న సభలో భార్యా పుత్రాదులనుండి ఎడబాసి దేశమునుండి వెలిరిదూరములో నాభా మహారాజు గారి నిర్బంధిగ చేసిరని తిరిగి లుగారడిగిరి. అతనిపై ఏదైన నేరము మోపిరా యని యడిగిరి విచారణలేక ఖయిదీగానుంచుటకు ఇంతకాలమని నిర్ణయించిరా యని యడిగిరి.

నాభా మహారాజు పదభ్రష్టుడైనవాడిగ ప్రభు భక్తి తిరస్కారముగ పనులొనరు నట్లూహించి నట్లు ప్రభుత్వమునకు తృప్తికరముగ దృష్టాంతరములు కన్పించినవి. అట్టి చర్యలకు అవలంబించిన, విషయములు మహారాజుకున్న హక్కులను తీసివేసెదమని ఇండియా ప్రభుత్వము వారు స్పష్టముగ నాభా మహారాజునకు తెలిపిరి. దానికనుసరించియే తరువాత తెలిపిన చర్యను ఇప్పుడు ఇండియా ప్రభుత్వము వారు నాభా మహారాజుపై తీసికొనిరని ఇండియా ప్రభుత్వము సెక్రటరీ ప్రత్యుత్తరమిచ్చెను. కొలనివేయక తీసుండ ఆతనిని ప్రవాసమునకు పంపిన కారణముల నాతనికి తెలిపిరి

నాభా మహారాజుగారు ఆందోళకులని చేయు గాంచిన వారితో గూడి ఇండియాలో స్థిరముగ ధనమిచ్చి ప్రభుత్వమునకు ప్రతికూలముగ ప్రవర్తించుచున్నారని ఇండియా ప్రభుత్వమునకు పూర్తిగ తృప్తికరము దొరికినవని ఇండియా ప్రభువు తెలిపెను. నాభా మహారాజు ఇండియాలో పెక్కు సంఘ నాయకులతోను ఆతనిని బట్టుకొనుటకు దేశమంతటను అసంతృప్తి బయలుదేరిన సంగతి తెలియునా యనియు మాళ్వీయాజీగారు యడిగిరి. నాభా మహారాజు గారు ఆందోళకుల స్నేహము వలన వారి అసంతృప్తిని మాత్రము ఎరుగుదురని సెక్రటరీ ప్రభువు తెలిపెను

సులోచనములు.



మన దేహమునకు మొదటి అలంకార వస్తువేది ఈ సంగతి మీ రెప్పుడైన యోచించిరా? అట్టి యుత్కృష్ట వస్తువు నేత్ర యుగ్మమే. దోష రహితమైన నేత్రములు గలుగుట విశేషమే గదా.

అవి మీ యాకృతికి కాంతి పోషణమో ఆలోచించితిరా? అట్టి కన్నుల యందేదైన రోగము కలిగిన చాలా కాలము సదా పడుచుండుటయే కాక అతి శీఘ్రముగ మనల పోవుటకు, పోయి, శిరో రోగము మొదలగు రోగముల ను నివారించుటకు యెట్లు? ఈ రోగములు మీ ప్రమాదపు చరక సంహితలో చెప్పిన శాస్త్రీయ ప్రకారము సులోచనములు మా పద్ధతి ప్రకారముతో కోరుడును.

రాయల్ సులోచనముల కంపెని,

జేమ్సు స్ట్రీటు, సికింద్రాబాదు.

హైదరాబాదు

బజారు ధరలు

వేలూరి లింగయ్య అండ్ సన్సు,

వర్తకులు, కమీషన్ ఏజెంట్లు

ఉస్మానుగంజ్ హైదరాబాదు (దక్కన్)

ధరలన్నియు హాలీలు.

పల్లా—౧౭౦ సేర్ల తూకం

సేరు—౭౮ తులములు

చైత్రో ౹౹ ౧౬

కందిపప్పు	రూ౹౹	౨౫	౪	౦
అంకపప్పు		౧౪	౧౪	౦
మినుపపప్పు		౨౩	౦	౦
పెసర పప్పు		౨౩	౦	౦
ఎర్ర సెనగ పప్పు		౨౧	౭	౦
సెనగపప్పు		౨౦	౯	౦
జలాలియా గోధుమలు		౬౨	౦	౦
పిసి గోధుమలు		౨౧	౦	౦
శరబతి గోధుమలు		౨౨	౯	౦
బన్సగోధుమలు		౨౫, ౨౬	౦	౦
మక్క గోధుమలు		౧౯	౦	౦
నాసిక రాంభియ్యము కొ౹౹		౨౩	౧౨	౦
నానక రాం ,, పా౹౹		౨౮, ౩౦	౦	౦
ఉల్లిగడ్డ		౪	౧	౦
ఎల్లిగడ్డ కొత్త		౩	౪	౦
మంచినూనె కొత్త		౬	౦	౦
రాలా		౯	౦	౦
పిసోడి బియ్యము		౪౫	౧	౦
అసుకోలు బియ్యము హాతవి		౨౯	౦	౦
ఇండికలు ముందం		౧౨	౧౨	౦
సెనగలు ముదం		౧౬	౫	౦
పులుపులు		౧	౦	౦
ధనియాలు కొత్త		౬	—	౧
వండి ను ౧౧౦		౭౧	౦	౦
బంగారం ౹౹		౨౬	౧	౦
సావరెను		౧౯	౧౨	౦
జొన్న		౧౬	—	౦
రాగి		౧౬	౧౨	౧
స్యాకటరీ బియ్యము		౨౧	—	౦
ఆరసన్న బియ్యము		౨౩	౦	౧
కపుపబియ్యము		౧౯, ౨	౧	౦
తెల్ల జొన్నలు		౧౧, ౧౩	౧	౦
పచ్చజొన్నలు		౯	౫	౦
సద్దలు		౧౧	౧౨	౦
మినుములు		౧౪	౪	౧
నెయ్యి సేరం		౬	౦	౦
సన్నమిరప కొత్తవి		౨౦, ౨౦	౦	౦
చింతపండు కొ౹౹		౩౪	౦	౦
కొబ్బరి గోత్తాలు చ౹౹ ౧౦౦		౫౨	౦	౦

గోలకొండ పత్రిక

విభవ సంవత్సర వైశాఖ శు॥ ౬

బుధవారము

మనవిద్యా విధానము

గత సంచికలో నిజాం రాష్ట్రపు విద్యా శాఖ వారు కొన్ని యంశములను దెలిపియుంటిమి. రాష్ట్రపు విద్యాలయముల సంఖ్యయు, విద్యార్థుల మొత్తమును, ఆ శాఖకై వెచ్చింపబడు మన్నధనము గూర్చియు దెలుపియున్నాము. ఇక మన విద్యాపద్ధతి గూర్చి యించుక దెలుపవలసి యున్నది.

పరభాషలో విద్యగఱపుట నిజాం రాష్ట్ర విద్యావిధానములో మిక్కిలి ప్రాముఖ్యమైనది. బ్రిటిషు ఇండియాలో ఉన్నత శాలలలోను ఇంగ్లీషులోనే బోధనా విషయములన్నియు గఱపుచున్నారు. మూడవ తరగతిలో ఇంగ్లీషు ప్రారంభించి, హైస్కూలు పై తరగతులకు బోవుకొలది నీభాషకు ప్రాముఖ్యత హెచ్చిపోవుచున్నది. ఈపద్ధతి మూలమున విద్యాలయములలో గఱపబడు విద్య నిస్సారమై, తేజోహీనమై, విద్యార్థుల ప్రతిభాశక్తిని అభివృద్ధి నొందించుటకు వలనుపడక, మొద్దుబారిన మెదడు గలవారిని జేయుచున్నది. ఈ లోపమును గుర్తించి, నేడు వివిధ ప్రాంతములందు దేశభాషలో నే విద్య గఱపు టకు యత్నములు జరుగుచున్నవి. ఆంధ్ర విశ్వవిద్యాలయ స్థాపనము గూడ నీ సూత్రము పైననే యాధారపడి యున్నది.

మన రాష్ట్రపు విద్యావిధానము లోకూడ విదేశభాషయగు ఇంగ్లీషు భాషకు అసమంజసమగు ప్రాముఖ్యతినొసగి, ప్రజలలో విజ్ఞానవ్యాప్తి నరికట్ట కూడదనెడి భావముతో ఉస్మానియా విశ్వవిద్యాలయము స్థాపింపబడి యున్నది. దేశభాషలలో గఱపు విద్యయే సార్థకమగును, సమస్తలోకమునకు సులభముగ నది పనస్సు కెక్కునని కారణమే ఈ విద్యాలయమున కాధారము. సూత్రము సర్వజనాంగీకృతమే కాని నేడీ విశ్వవిద్యాలయములో ప్రధానస్థానము నాక్రమించుచున్న ఉర్దూభాష దేశభాషయా? రాష్ట్రములోని ఒకకోటి నలుబదిలక్షల ప్రజలలో ఉర్దూ మాట్లాడువారు ౧౫ లక్షలమంది మాత్రమే. అట్టిచో ఉర్దూభాషకు ప్రాముఖ్యమేల?

ఈ రాష్ట్రమున ౧౯౩౧ వ సంవత్సరపు జనసంఖ్య గణనము వలన వేయింటి,

తెలుగు మాట్లాడువారు		౪౮.౩
మహారాష్ట్రము	,,	౨౬.౪
కన్నడము	,,	౧౧.౩
ఉర్దూ	,,	౧౦.౪

గలరని దెలియుచున్నది. ఇట్టిచో ఉర్దూ భాషకు మన విద్యావిధానమున ప్రథమస్థానమేల యియ్యవలెను? ఇది దేశభాషలో విద్య గఱపవలెనెడి సూత్రమునకు విరుద్ధము గాదా?

ఉన్నతవిద్యయే గాక, మాధ్యమిక విద్య కూడ విద్యార్థి మాతృభాషలో గాక విదేశభాషయగు ఇంగ్లీషులోనో, లేక పరభాషయగు ఉర్దూలోనో వివిధ విషయములను బోధించుచున్నారు. ప్రాథమిక పాఠశాలలలో మాతృభాషలోనే పాఠములు చెప్పవలెనని ప్రభుత్వమువారి విద్యా ప్రణాళికలో నున్నను, మొత్తముమీద ఇటుల జరుగుట లేదు.

మన రాష్ట్రములో విద్యావ్యాప్తి చీమ నడకతో సాగుచుండుటకీ పద్ధతియే చాలవరకు కారణమని మా యభిప్రాయము. మన తాతలనాటి వీధి బడులలో వ్రాయుట, చదువుట, గణితము, మాతృభాషలోనే బోధింపబడుచుండెను. దీని మూలముననే విద్యార్థులకు సులభముగ నలవడు చుండెను. ఈ కృషను కు మనాది మీాక, జాతీయ భాషలో, జాతీయ పద్ధతుల ననుసరించి గట్టబడిన విజ్ఞానము సర్వాంగ సౌష్టవముగలిగి, శక్తివంతమై కలకాలము నిలుచుచుండెను. కాని నేటి విద్యావిధానమందది విరుద్ధమైయున్నది. బాల్యమున ప్రతివానికిని విజ్ఞాన తృష్ణ ప్రబలముగనుండును. బాలురకు ప్రకృతిలోని ప్రతిచిన్న వస్తువును, వారికి ఆశ్చర్యము గొలుపును. చీమ మొదలుకొని ఏనుగువరకు, ఇసుక రేణువు మొదలుకొని మహోన్నత పర్వతమువరకును వారికి ఆనందదాయకము లే. కట్టెపుల్ల మొదలుకొని సూర్యచంద్ర గ్రహములవఱకు వారికి ఆటవస్తువులే. విశ్వమంతయు వారికి నాటకరంగమే. అందుచే వారు ప్రతివస్తువుగూర్చియు ఇదియేమి? ఎందుకిటులున్నది? ఎటుల పుట్టినది? తుదకేమి యగును? మున్నగు ప్రశ్నలు కుతూహలముతో, వేయుచుందురు. వారికావిషయములను సులభముగ గ్రాహ్యమగునటుల తేటమాటలతో, మాతృభాషలో, బోధించుట మాతృభాషా విద్యావిధానము. ఇట్లు గఱపిన విద్య, కొలదికాలమందే యానందదాయకమై నుండుటయేగాక, వారి కొన్నాళ్ళకైన నట్టి కష్టము లేకయే. వారియందు నిముడును. కాని నేడటుల గాక బడికిపోవుచున్న అత్యంత పసిబాలురు, చిన్నగ గీతయేని గీయజాలని కాలమున, అత్యుత్సాహముతో, ఉత్సాహభంగమును గలిగించు, న, మాలను, ఏ, బీ, సీ, లను, అలిఫ్ బే లను నేర్చుకొనుటకు గాను వారి పెద్దలు కొట్టుకొనవలసి వచ్చుచున్నది. మాతృభాషలోని అక్షరములను నేర్చుకొన చాలు నికింకను దొరకని వింత శబ్దములు గల కొంకరగీతలను నేర్చుకొనుట బాలునికెంతమనర్థరముగ నుండునో వేరుగ జెప్ప నక్కరలేదు. ఇట్టిపరిస్థితులలో బాలురు బడిమాని యింటికి బోవుచో నొక వింతయా?

ఇంతేకాదు. నాలవయేట బాలుడు పాఠశాల ప్రవేశించి ౧౬ వ యేట మెట్రికు ముగించును కొందము. ఈ ౧౧ సంవత్సరములలో కనీసము ౭ సంవత్సరములు, ఒక క్రొత్తభాష నేర్చుట తోడనే పూర్తియగుచున్న దనవచ్చును. ఆ కాలముననే విజ్ఞాన ప్రాప్తికి వినియోగించి యున్నచో, బాలు డెంతయు ప్రజ్ఞావంతుడై యుండును.

కాబట్టి దేశభాషా మాతృభాష కాని వారికి నేటి విద్యావిధానము వలన ఎన్నదగిన లాభమేమియు గలుగుట లేదు. ఇంగ్లీషు భాష నేర్చుకొనుట కుక్కిరి బిక్కిరియగుచు నన్నవాక్యము సార్థమగు నొకదానిని వేయుటయే దీని ఫలితము. ఉన్నత విద్యా విధానములో కాకున్నను, ప్రాథమిక, మాధ్యమిక విద్యాలయములలో మాతృభాషా విధాన మంతరింపవలెను.



కీ॥ శే॥ రాజా వేంకట లక్ష్మారావు బహద్దరుగారు
జటప్రోలు సంస్థానాధీశ్వరులు.

కీ॥ శే॥ జటప్రోలు రాజాగారు

జటప్రోలు సంస్థానాధీశులగు ,, రాజా ఇనవాజ్ వంత్ బహద్దరు శ్రీసురభి రాజా వెంకట లక్ష్మారావుగారు ౧ ఖుర్దాదు ౩౭ ఫ. శనివారము హైదరాబాదున పరమపద మొందిరను వార్త ప్రకటించుటకు మేమెంతయో చింతిల్లుచున్నారము. ఆదినమున స్వస్థానమైన కొల్లాపురమున రాత్రి ౫ గంటలకు వారికి దహన సంస్కారములు చేయబడెను. కీ॥ శే॥ రాజాగారి శరీరవాహనము కొల్లాపురమునకు సాయంత్రము ౪ గంటలకు జేసికొనిపోయి యుండిరి. అట్టి సమయమున సంస్థాన ప్రజలందరును దుఃఖసాగరమున మునిగి యుండిరి. ఆనాడు శ్రీరాజాగారి మొగము తన మనోవేదన చూపనివాడును.

వీరి వయస్సు ౬౮ సంవత్సరములు. వీరి పూర్వులగు సురభిరాజా వెంకటలక్ష్మారావు బహద్దరు ౧౩౦౦ ఫ॥ మరణించిరి. అటుపై వీరు సంస్థాన పీఠమలంకరించి ౩౭ సంవత్సరములు ప్రజారంజకముగా రాజ్యము చేసిరి.

వీరు తమ కాలమున సంస్థానమున నెన్నియో మార్పులు గలిగించి వృద్ధికి తెచ్చిరి. కిస్తుభూములన్నిటిని కొలత చేయించి తగినపన్నుల నేర్పాటు చేయించిరి. ప్రజలందరికి ప్రతివిషయములో నన్ని విధములైన అనుకూలములు కలిగించి వారల యిక్కట్టులను వెంటనే తీర్చుచుండిరి. వ్యవసాయ విషయములో నీటి సౌకర్యమునకై యెన్నియో కాలువలను బాగుచేయించిరి. చౌటపల్లె గ్రామమున ఒక చెరువును కట్టించిరి. పెంట్లవెల్లి గ్రామము చెరువును బాగుపరచుటకై ౨౦౦౦౦ రూపాయలు వ్యయపరచిరి. తమ రాజధానియగు కొల్లాపురమున రైతులందరికి వేల రూపాయలు అప్పులిచ్చి నూతన స్థావరముల ప్రకారము భవనములు కట్టించి పురమున కెంతయో శోభను కలిగించిరి.

వీరి కాలముననే సంస్థానమున రోడ్లు వేయబడెను. ౨౧ మైళ్ళ రోడ్డొకటి కొల్లాపురమునుండి సోమశిలవరకు వేయబడెను. ఒకనాడు జటప్రోలు, రామాపురము పెద్దవాగునకు, యీతపల్లి ౫ మైళ్ళ పొడుగున పెద్ద పట్టణము నేర్పరచిరి. ఎల్లూరు గ్రామమున తమ వినోదార్థమై ఒక ఉద్యానవనము వేయించి అనేక భవనములు కూడ కట్టించిరి.

వీరు చాల ఉదారస్వభావులు. దయాళుత్వమున్న సర్వజనవిదితము. వీరలన్న తమకన్న నెక్కుడుగ ప్రేమించువారు

౧౩౨౮, ౧౩౩౦ ఫ, సంవత్సరములలో సంస్థానమున క్షామము సంభవించెను. తమ రైతులకు సుమారు ౨ లక్షల రూపాయలు అప్పులిచ్చిరి. భూమి పన్నులను రెండవ సంవత్సరమువరకై నిలిపిచ్చిరి.

స్వస్థానమైన కొల్లాపురమున నెన్నియో భవనము నిర్మించి, వీటిలో ముఖ్యముగ నెన్నదగినది మాధవవిలాస మున్నది. వీరు విద్యాప్రియులు గనుకనే సంస్థానమున ఒక వైద్య పాఠశాల నేర్పరచిరి. ఇందులో పిల్లలందరికి ఉచితముగ విద్యగరపబడుచున్నది. ప్రస్తుతపు సంస్థానోద్యోగస్థులలో చాల మందికి శ్రీరాజాగారే సంస్థానమునుండి విద్యాబుద్ధులకై ఖర్చులు గావించిరి. వీరలలో ఆదాలతు నాజరులుగనున్న శాస్త్రి మహామహోపాధ్యాయ వరకొండగారు, మునిసిపలుగనున్న శ్రీయుత రామచందర్ రావుగారు మరియు మాలుమగుదారుగనున్న శ్రీయుత సుబ్బయ్యగారును నున్నారు. ప్రజలకొఱకు కొల్లాపురములో నొక ఉచిత వైద్యశాల కలదు. ఇందుపడి నాటుకు, కొంపౌండరు, మొదలైన పరీక్షితులు వైద్యమును చేయుచున్నారు.

కీ॥ శే॥ రాజాగారు మహాశూరులైనవారు. వీరింతవరకు ౧౬౦ పెద్దపులులను వేటాడి చంపియుండిరి. హిందూస్థానమందుగల నేటెవరును నింతటి సంఖ్యను వేటాడలేదు. ఒక్కొక్కసారి ఘనగోడాపై బాహాబాహిగా వేటాడవలసి వచ్చెడి.

అట్టి మహాశూరులును, దయాళువులును, ప్రజానురంజకులునునగు రాజు ఆకస్మికముగా మరణించుటవలన ప్రజలందరును, వీరి నెఱిగిన వారందరును సర్వదా విచారముతో శోకించుచున్నారు. వీరి యాత్మకు శాంతి కలుగుగాక!

స్థానికవృత్తాంతములు

నవాబు అమీర్ జంగ్ గారు

నవాబు అమీర్ జంగ్ గారి ఉద్యోగ కాలపరిమితియందు ఒక వత్సరము హెచ్చింపబడ వలెనని ఫర్మానామూలకము ప్రకటింపబడెను.

ఉపన్యాసము

నేటిదినము సాయంకాలము ౬ గంటలకు వివేకవర్ధని థియేటరునందు రామానుజాచార్యుల జీవిత చరిత్రను గూర్చి ఉపన్యాసము జరుగును. శ్రీయుత నంద్రామర్సింగ్ గారు అధ్యక్షత వహింతురు.

ఛాదర్ ఘాటు హైస్కూల్ వార్షికోత్సవము

గౌర్నమెంటు ఛాదర్ ఘాటు హైస్కూల్ సాంవత్సరిక బహుమానోత్సవములు నవాబు నిజామత్ జంగ్ గారి యధ్యక్షతన రేపు జరుగును.

శ్రే. లించిబ్లాసుగారు

౧౯౧౮-౧౯ వ సంవత్సరమున రెసిడెన్సీ బజారు మెజిస్ట్రేటుగా నుండిన హెచ్. ఆర్. లించిబ్లాసు గారు గుఱ్ఱపుస్వారి చేయు సమయమున క్రిందపడి మరణించిరని తెలుపుట కెంతయు చింతిల్లుచున్నాము.

రైల్వేపాకెట్ టైమ్‌టేబిల్

యన్. జి. యస్. రైల్వే (వెల ౧ అణా)

మేము దీనినిజూడ తటస్థించితిమి. ఇది జనులకు చాల ఉపయోగకరమైనది. ఈపద్ధతి క్రొత్తగా నేర్పాటు చేయబడినది. ప్రయాణికులు దీనిని దగ్గఱనుంచికొని బాగుగా వాడుకొనగలరు. కానిఇది ఇంగ్లీషులో మాత్రమే యున్నది. ప్రయాణికులలో ఇంగ్లీషువచ్చువారు నూటికొక్కరుగు కూడలేరు. కావున ఇది ఉరుదూ భాషలను ఉర్దూ, తెనుగు, మరాటీ భాషలలో ముద్రింపచేయించిన రైల్వేవారు జనులకుచాల ఉపకారము చేసిన వారగుదురు.

జాబులు

గడ్డివాములు కాలిన వేయి మంది బ్రాహ్మణులకు సంతర్పణమా!

గద్వాలలో గడ్డివాములు కాలినందుకు అపశకునములకో [illegible] ఈ చెమ్మ చేసినసంస్థానమునందలి కొందరు, ఇట్లు కాలుట అశుభముగనుక, ఏ సంప్రోక్షణ శాంతికై వేయిమంది బ్రాహ్మణులకు సంతర్పణము చేయవలయునని, యస్మృతి సిద్ధాంతము నిర్ధారణ చేయుటచే శ్రీశ్రీ గద్వాల రాణీగారు ఆ ప్రకారము బ్రాహ్మణ సంతర్పణము చేయుచున్నారని గోలకొండ పత్రిక ౫౧ వ సంచికయందు ప్రకటింపబడినది.

బహిరంగ లేఖ

మ॥ రా॥ శ్రీ॥ మాడపాటి హనుమంత రావు పంతులుగారికి

మహాశయా!

ఆరోగ్య, నైతిక, ఆధ్యాత్మిక, కారణముల ననుసరించి బాల్య వివాహములు నిషిద్ధములని వివేకవంతు లందరిచేతను పరిగణింపబడుటయు, హిందూ జాతిని నిర్వీర్యము గావించుచున్న ఈ దురాచారమును మాపుటకై దేశమందంతటను ప్రబల ప్రయత్నములు జరుగుచుండుటయు మీకు విశదమే. మండీ, బరోడా, తిరువాన్కూరు మున్నగు సంస్థానములలో నేటివఱకు జరిగిన సంస్కారమును, బ్రిటిష్ ఇండియాలో ఈ విషయమును సాధించుటకై, వివిధ రాష్ట్రీయ శాసన సభలలోను, కేంద్ర శాసన సభలోను జరుగుచున్న ప్రయత్నములు కూడ మీకు విదితమే.

మన రాష్ట్రమున ఈ సంస్కారము గూర్చి నేటి వఱకు ఎన్నదగిన ప్రయత్నము లేదియును జరుగలేదు. కాని దీని విషయమై ప్రజలలో శాంతిగా చలనము లేకపోలేదు. గత వత్సరము హైదరాబాదు నగరమున జరిగిన సంఘ సంస్కరణ సభలోని చర్చ, తీర్మానములే దీనికి తార్కాణము. ఆసభలో బాలికలకు ౧౪ ను, బాలురకు ౧౮ ను వివాహవయస్సుగ నిర్ణయించి యున్నారు. ఆ సభలో ఈ తీర్మానమునకు సుముఖముగ మీరు కూడ వోటు చేసి యున్నారు.

కాని, నేడు మీరు మీకుమార్తెకు ౧౧ ఏండ్లు ముగియక పూర్వమే వివాహ మొనర్చుచున్నారు! నాటి సభా తీర్మానమును, నేటి మీ వర్తనమును ఎట్లు సమర్థింపగలరు!

మీకుమార్తె వివాహము వ్యక్తిసంబంధ మయినదనియు (Private) దీనిగూర్చి పత్రికలలో చర్చించుట యుక్తము కాదనియు మీరు వాదించవచ్చును. ఇట్టివే మఱికొన్ని కారణములను చూపవచ్చును. కాని ఈ విషయము నింత సూక్ష్మముగ త్రోసివేయ వీలులేదు. మీ బాధ్యత ఇంత సులభముగ తీరిపోదు. నిజాం రాష్ట్రము ఆంధ్రుల సర్వతోముఖాభివృద్ధికి, ఏకదీక్షతో కృషిసలుపుచున్న వారిలో మీరు ముఖ్యులు. రాష్ట్రములోని వివిధ ప్రాంతముల యాంధ్రులందఱు మీ అభ్యుదయ యత్నములకు చేదోడు వాదోడుగా నిలిచి, నాయకత్వము వహించి గమ్యస్థానము నజేరుటకై ఎల్లప్పుడు మీవైపు అనుదృష్టులను సారించుచుందురు. అట్టియెడ మీరు వ్యక్తిగత, రాజకీయ విషయములందు వలె, సాంఘిక విషయములందును మార్గదర్శకులై, జాత్యభివృద్ధికి అత్యావశ్యకమగు పరిపూర్ణవికాస మొందిన యువతీ యువకుల వివాహమునకు బూనుకొనవలెను. దీని వలన దురాచారదాస్యులగు స్వసాంఘికుల వలన మీకెన్నియో సంకటములు గలుగుటనిశ్చయమే. కాని మీవంటివారు వాటినన్నింటిని ప్రతిఘటించి నిలిచి, జాతికి శుభమాపాదించు నీ సంస్కరణమును అమలు జరుపక పోయినచో, నింకెవ్వరు సాహసింపగలరు?

అది యటుండగా, నేడు మీరు మీయింట జరుపనున్న బాల్యవివాహమును మానుకొనుట అత్యావశ్యకమైయున్నది. బాల్యవివాహమును నిషేధించుచు గత వత్సరమున నే సంస్కరణ సభలో తీర్మానము జరిగినది. దానిని నేడు మీరు పాలింపనిచో, మరి కొంతకాలము వ్రాతగనే నిలుచును. అటుగాక, మీరీ తీర్మానమును సత్యముగ ప్రవర్తించినచో, ఈసంస్కార విషయమున రాష్ట్రమున కొందఱు ప్రాముఖ్యులైనిలిచిన, సంస్కారప్రియులకును, తదావలంబులకును ప్రోత్సాహమును ఆత్మవిశ్వాసమును నొసగిన వారగుదురు.

నేటి పరిస్థితులలో మీరు భారవసాధారణబద్ధ సంఘమునకు వెఱచి, మీవ్యాదర్శాంతరంగమున శుభకరమని నమ్మిన సంస్కరణమును జరుపనిచో, మీకీర్తి వర్ధనమునకు కళంకమే గాక, తేజోవంతమగు హిందూ సంఘనిర్మాణమునకై స్వార్థత్యాగముతో పాటుబడు చున్న మహాశయుల సంస్కారోద్యమునకును మీ అంతరాత్మ అపచారము సలిపిన వారగుదురు.

ఇట్లు

సంఘశ్రేయోభిలాషి

కరణము, సత్యనారాయణ నాయుడు.

గడ్డివాము కాలినందులకు బ్రాహ్మణులకు సంతర్పణ, [illegible] శాంతికారణమునకో యూహింప జాలకున్నాను. బ్రాహ్మణులు పురాతన కాలమునుండియు మహారాజుల చేతను ప్రజలచేతను ఎట్టి అనర్థకములైన కార్యములను చేయించుచు దేశమున జ్ఞానాంధకారమున ముంచివేసి యున్నారు. వాములు కాలుట సంతోషకరమైన విషయము కాదు. బ్రాహ్మణ సంతర్పణము చేయుట? వాములు కాలిన కలిగిన నష్టము [illegible] ఈ సంతర్పణమునకగు వ్యయమును [illegible] గోశాలాది సంస్థలకు పుణ్యముగను [illegible] [illegible] గాని దర్శించ కలవిషయములో లోకోపకారమైన పనుల నాలోచించి చేయుదురు గాక! (హితైషి)

బాల్యవివాహ నిరోధ చట్టము

సెలెక్టుకమిటీచే సవరణ గావింపబడినది

1. ఈ చట్టమును బాల్యవివాహ నిరోధచట్టము (1929) అని పిలువవచ్చును.

2. ఇది బ్రిటిషు యిండియా యంతకును బ్రిటిషు బెలుచిస్తాను, సోంతాల్ పరగణాలకుగూడ వ్యాపించును.

3. ఇది 1—4—1930 తేదినుండి అమలులోనికి తేబడును.

4. ఈ చట్టములో (ఎ) ,,బాలుడు లేక బాలిక'' అనగా, పదునెనిమిదేండ్లకు లోపు వయస్సుగల పురుషుడు అనిగాని, లేక పదునాలుగేండ్లకు లోపు వయస్సుగల స్త్రీయనిగాని యర్థము (బి) ,,బాల్యవివాహము'' అనగా, ఒక బాలునకు గాని, లేక బాలికకుగాని సంబంధము గలుగు వివాహము అని యర్థము. (సి) ,,వివాహమాడుపార్టీ'' అనగా వివాహమాడిన దంపతులలోనే యొక్కరయినను అని యర్థము. (డి) ,,మైనరు'' అనగా పదునెనిమిదేండ్లకు లోపువయస్సుగల బాలుడు లేక బాలిక అనియర్థము

5. 18—21 యేండ్లకు నడుమువయస్సుగల యే పురుషుడయినను బాలికను వివాహమాడునో వానికి 1000 రూప్యములవరకు జరిమానా విధింపబడును.

6. 21 యేండ్లకు పైబడిన వయస్సుగల యేపురుషుడయినను బాలికను వివాహమాడునో, వానికి ఒక మాసమువరకు విడికైదుగాని, 1000 రూప్యములవరకు జరిమానాగాని, లేక రెండు శిక్షలునుగాని, విధింపబడును.

7. ఎవరయినను బాల్యవివాహ కార్యమునుగాని, లేక అందు కొంతభాగము నైనగాని, జరిపినను నడిపినను, లేక విధించినను, అట్టివారికి ఒక మాసము వరకు విడికైదుగాని, 1000 రూప్యములవరకు జరిమానాగాని, లేక రెండు శిక్షలునుగాని, విధింపబడును.

8. బాల్యవివాహము జరిగినప్పుడు, వివాహమాడిన మైనరుయొక్క తండ్రి, లేకతల్లి, లేక పోషకుడు, సదరు వివాహకార్యమునకు ప్రోత్సహించినను, లేక సమ్మతించినను, లేక జోక్యము కలుగజేసినో

మున ఉప... ...యుల మహాత్మ్యమునుగురించి శ్రీనగరకర దేవగారు ఉపన్యసింతురు ప్రకృతిని గురించి శ్రీపూజ్య సర్వదానంద స్వాముల వారు ఉపన్యసింతురు.

నా. గౌరీశంకరవర్మ అండ్ కో.

సుప్రసిద్ధ కవీశ్వరుల సర్వము వంగ్రహించియు, వారిచే వారి సంస్కృతాంధ్ర, గ్రంథములును ఇంగ్లీషు, ... పుస్తకములును అమ్మబడును.

ఈ క్రింది వారికి ఏజంట్లుగా నున్నాము,

ఆంధ్ర దిన పత్రిక, ముద్రాసు సంII చందా, 36-8-0. ,, అర్ధ సంII చందా. 16-4-0, నెల చందా. 3-0-0. ఆంధ్ర వారపత్రిక సంవత్సరము చందా. 4-12-0. భారతి సచిత్రమాస పత్రిక, సంII చందా. 7-8-0. కృష్ణాపత్రిక, సంII చందా. 4-12-0. గృహలక్ష్మి పత్రిక, సంII చందా. 2-8-0. ఆరోగ్య ప్రకాశిక, సంII చందా, రు 2-0-0, పిల్లల పత్రిక చందా. 1-8-0. వి. పి. ఖర్చులు ప్రత్యేకము.

ఆంధ్ర బుక్కు డిపో.

26-6, చిక్కడపల్లి పెద్దగడియారం దారను దగ్గర.
హైద్రాబాదు దక్కను)

ఉచితము! ఉచితము!

టైమ్ పీసు గడియారము ఉచితము.

ప్రఖ్యాతమగు మా యొక్క నూతన ఫాక్టరీలో క్రొత్త ఫ్యాషను, 1927 మోడల్ ... గ్యారంటీ బంగారు ... (స్ప్రింగు మాడల్) రిస్టువాచీ కొనువారికి బహుమానముగా అందమైన మరియొక్క టైము పీసును ఉచితముగా నొసంగ దలచితిమి. మా రిస్టువాచి నాలుగు దినములు పరీక్షించినచో ఒక్క నిముషమయినను తేడా లేక ... సరిగా పని చేయును. 7 సంవత్సరములు గ్యారంటీ. నేడే తమ ఆర్డరును పంపుడు.

సరిగా పని చేయదని చూపిన వారికి సొమ్ము తిరిగి వాపసు చేయబడును. రిస్టువాచి ధర రు 7-8-0; తపాలా ఖర్చులు ప్రత్యేకము.

Fancy Watch House, Madras.
ఫాన్సీ వాచ్ హౌసు,
సౌకారుపేట మద్రాసు.

మైక్రోస్కోపు?

లోక రహస్యములను కనుగొను యంత్రము

దీని యుపయోగము:—మీరున్న చోట నుండియే మీ యిష్ట ప్రేయసీ ... ... యంత్రమును ... ... మూలముగ తెలిసికొన వచ్చును. ... ... దీనితో పలురకముల రంగులతో చేయబడిన పదక ఫోటోగ్రాఫు పటములు అందముగా నుండును, దీనిధర రు. 2-11-0 లు. ... వి. పి. మూలముగా పంపబడవు ... ... పంపవలెను.

Paris Emporiam
పారిసు ఎంపోరియం, జి. టి. మద్రాసు.

కాలమునకు తగిన గ్రంథము! ... ప్రతివారును కొనదగిన గ్రంథము.

గృహస్థాశ్రమ రహస్యములు

ఇందు లజ్జ, ప్రేమ, మోహము, వివాహము, మానవ జీవితమందలి చింతలు, ... దంపతుల సంఘము, గర్భోత్పాదనకు ముందు ... విశేష విషయములు, ... సంతానమును పొందు విధము, స్త్రీ ప్రసవములో ... ... లేకుండు ... మార్గములు మున్నగు గల అపూర్వవిషయము లనేకములు విపులముగా చర్చించి ... ... ఒక ప్రతికి వ్రాసి తెప్పించుకొనుడు. ... ... వెల రు ... రెండు ప్రతులొక్కసారిగా కొనువారికి తపాలా ఖర్చు లేదు.

Vasan Book Depot
వాసన్ పుస్తకశాల, **244**, లింకశాల వీధి, మదరాసు.


[illegible]

పూర్తి చేయుము.

ప్రపంచము నందన్ని [illegible] [illegible] కేవులానునందును. [illegible] తను.

బలమైన [illegible] [illegible]

[illegible]



The Car for Today—and Tomorrow

Dodge Brothers Four supports the contention of leading automotive engineers that the car of the future will be comparatively light and of medium wheelbase.

For it will travel rough roads with greater comfort than other cars of its weight, and forge its way through traffic as no larger car can do with safety.

Dodge Brothers motor has always been noted for economy of fuel and oil but in this new Four with the famous "124" motor, oil economy is made more certain by an improved lubrication system and gasoline consumption is reduced one fifth

[illegible]ంబాయి సైకలు అండు

మోటారు ఏజెన్సీ

లిమిటెడ్.

[illegible]

సికింద్రాబాదు ([illegible])

DODGE BROTHERS MOTOR CARS

[illegible]

కావలెను

గోలకొండ పత్రికా కార్యాలయమునకు ఇద్దరు తెనుగు కంపాజిటరులు కావలెను. దరఖాస్తుదారులు స్వయముగ మేనేజరుతో మాట్లాడవలెను. జీతము పనినిబట్టి యుండును.

మేనేజరు
గోలకొండ పత్రికాలయము
ట్రూపుబజారు
హైదరాబాదు

REG. No. N. 45.

REG. No. M. 2185

గోలకొండ పత్రిక.

ట్రూపుబజారు హైదరాబాదు, దక్కను.

సంవత్సరము చందా రు. ౭-౦-౦

అర్ధ సంవత్సరము ,, ,, ౩-౧౨-౦

విడి ప్రతి ౦-౧-౬

శ్రీయుత

STAMP.

Printed and Published by K. Balakrishna Reddy at the Golkonda Press, Troop Bazaar, Hyderabad Dn